...పాతికేండ్ల సారస్వత సేవ...

# మిసిమి

చింతనాత్మక సారస్వతం



మాసపత్రిక ఆగష్టు, 2014 ₹ 25

# మిసిమి

మాసపత్రిక

**"All that we are is the product of what we have thought"**

- ***Dammapada.***

**సంపుటి 25 ఆగష్టు 2014 సంచిక 8**



*ప్రధాన సంపాదకుడు*

చెన్నూరు ఆంజనేయ రెడ్డి

*సంపాదకుడు*

వల్లభనేని అశ్వినీకుమార్

*సహాయ సంపాదకుడు*

కాండ్రేగుల నాగేశ్వరరావు

*సమాలోచక మండలి*

డాక్టర్ జె. లక్ష్మిరెడ్డి

డాక్టర్ ఈమని శివనాగి రెడ్డి

కుర్రా జితేంద్రబాబు

నందిగం కృష్ణారావు

*సంస్థాపక సంపాదకులు*

**రవీంద్రనాథ్ ఆలపాటి**



*Printed & Published by*

**Bapanna Alapati**

at **Kala Jyothi Process Pvt. Ltd.,**

1-1-60/5, R.T.C. 'X' Roads,

Musheerabad, Hyderabad - 500 020.

Ph. 040-27645536

E-mail : misimi_monthly@yahoo.in

www.misimimonthly.com

e-magazine : www.kinige.com/misimi

ప్రతి : ₹ 25 సంవత్సరానికి : ₹300

విదేశాలకు ప్రతి : $ 2.50 సంవత్సరానికి : $ 25

(Library of Congress Control Number)

LCCN 91-903060


# ఈ నెల...


కమ్మతెమ్మెరలు ........................................................ 5

సంచార విజ్ఞాన సర్వస్వం – కొమఱ్ఱాజు వారు ........................ 7

– *గెల్లి రామమోహనరావు*

విస్మృత పరిశోధనాంశాలు .......................................... 12

– *కాళిదాసు పురుషోత్తం*

ఆంధ్రప్రదేశ్ ఎరుకల చారిత్రక–సాంస్కృతిక విశిష్టత... ............ 17

– తాతా లక్ష్మయ్య

భరతుని నాట్య శాస్త్రం – డా॥ పోణంగి శ్రీరామ అప్పారావు.. ....... 20

– *ప్రొ. రావినూతల సత్యనారాయణ*

గాంధీజీ వెంట – కల్లూరి చంద్రమౌళి ............................. 27

– *బొర్రా గోవర్ధన్, వెలగా వెంకటప్పయ్య*

శాంతినికేతన్ లో అంట్యాకుల పైడిరాజు ............................ 28

– *ద్వివేదుల సోమనాథ శాస్త్రి*

జపాకుసుమం – జపాన్.............................................. 36

– *గొల్లపూడి మారుతీరావు.*

భద్రాచల ఘట్టం ...................................................... 40

– చిట్టిగూడూరు వరదాచార్యులు

తెనాలి ప్రజల పడవ ప్రయాణాలు ................................ 43

– *పాలడుగు వెంకట్రామయ్య*

ఆరుద్ర చెక్కిన చారిత్రక నాటక శిల్పాలు ............................ 45

– *యం.వి. భారతలక్ష్మి*

జీవన మకరందం ...................................................... 50

– *ఎ.కె.*

దృక్కోణం ............................................................. 53

– *సంజీవదేవ్*

శ్రీవారలనదగ్గ ఆంగ్ల 'సీ' లు ముమ్వురు ............................. 57

– బుద్ధవరపు వేంకటరత్నం

తమిళనాట తెలుగు జానపద సాహిత్యం ............................. 60

– *సగిలి సుధారాణి*

యక్షగాన వేషధారణ .................................................. 65

– *ఆచార్య చిగిచర్ల కృష్ణారెడ్డి*

మాటా–మంతి ......................................................... 68

– *గురజాడ*

సైలెంట్ సినిమా (సమీక్ష)............................................ 75

– *మిసిమి*

ప్రాచీన తెలుగు కవులు – భాషా దృక్పథం.......................... 78

– *డాక్టర్ కె.లక్ష్మణ*

ప్రాచీన విశిష్ట భాషగా తెలుగు ...................................... 86

– *ఆర్వీయస్. సుందరం*

తోటి ప్రయాణికులు .................................................. 89

– *లీనా శర్మ*

గుర్తుకొస్తున్నాయి. .................................................... 92

– జుత్తిగ మధుబాబు

పుస్తక పరిచయం .................................................... 94


*ముఖచిత్రం* : గుడిలో...

*రెండవ అట్ట* : బొమ్మతో...

*మూడవ అట్ట* : అమ్మతో...

*నాల్గవ అట్ట* : గుడిలోకి ...

చిత్రకారుడు – దీపక్ పాటిల్


*వివరాలు 56వ పుటలో...*



మిసిమితో దలైలామా

**మ**నిషి ఆలోచన మొదలయిన దగ్గర్నుంచి – తానేమిటి, తన పరిసరాలేమిటి, ఇతరులెవ్వరు – వారితో తన సంబంధాలేమిటి, సంతోషం, దుఃఖం తోపాటు, తన అస్తిత్వం ఏమిటి అని ఆలోచిస్తూనే వున్నాడు. తన జీవితం, దానికి అర్థం ఏమిటి అని ప్రశ్నించుకుంటూనే వున్నాడు. ఈ ఆలోచనలలో నుంచి పుట్టినవే, దేవుడు, మతం, ఆధ్యాత్మికం – ఆధిభౌతికం! అసలు ఈ జీవితానికి ఏ అర్థమూ లేదని కొందరు తాత్వికులు చెప్పారు. దేవుడు చచ్చిపోయాడని నీషే అన్నాడు–

ఇవన్నీ అలావుంచితే ఈ జీవితానికి అర్థం ఏమిటని దలైలామాని అడిగితే ఏమి చెప్తారు?



గాంధీజీ స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఆంధ్రలో మూడు, నాలుగు పర్యాయాలు పర్యటించారు. అలాంటి పర్యటనలలో రెండు సార్లు కల్లూరి చంద్రమౌళి ఆయన్ను వెన్నంటే వున్నారు. ఆ ముచ్చట్లు చదవండి.

ఎందరో రవీంద్రుని శాంతినికేతన్ దర్శించారు – అక్కడ నివసించారు – అభ్యసించారు కూడా. ఆయన ఒక రోజు అనుభవాన్ని అంత్యాకుల జీవితంలోనుంచి (పిపాస) వివరించారు ద్వివేదులవారు.

మనకు ఎన్నో ప్రయాణాలలో ఎందరో కలుస్తుంటారు – లీనా శర్మ అనుభవం తప్పక చదవాల్సిందే –

తెలుగు భాషకు బ్రౌన్, తెలుగు జాతికి కాటన్, తెలుగునాట చిత్రకళకు కూల్డ్రే – వీరు ముప్పురూ చేసిన సేవలు తెలుగువారికి ప్రాతఃస్మరణీయం.

ప్రబంధ కవుల గురించి ఆధునికులకు కొంత ఈసడింపు ఉంది. వీరు నేలవిడిచి సాము చేసారు – రాజుల సేవలో అప్పటి జన జీవితాన్ని మరిచిపోయారని. కాని, 'ప్రబంధాలలో ప్రజల జీవితం' శీర్షికలో ప్రతినెల అప్పటి సమాజ జీవితాన్ని మీకు పరిచయం చేస్తున్నాం.

పోణంగి శ్రీరామ అప్పారావు 'భరతుని నాట్య శాస్త్ర' పరిచయానికి కేంద్ర సాహితీ పురస్కారం లభించిందంటే మనం దాని లోతుపాతులు తెలుసుకోవాల్సిందే.

**మిసిమి** పాఠకులకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.

**– సంపాదకులు**

# సంచార విజ్ఞాన సర్వస్వం
## కొమఱ్ఱాజువారు

– గెల్లి రామమోహనరావు

కొమఱ్ఱాజు వేంకట లక్ష్మణరావు 1877 మే నెల 18వ తేదిన కృష్ణాజిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలో జన్మించారు. గంగమాంబ, వెంకటప్పయ్యలు తల్లిదండ్రులు. మునగాల జమీలో తండ్రి దివానుగా ఉండేవారు. మంచి పేరు ప్రతిష్టలు గడించారు. స్వయంగా కవి. భావ భవ భంగ, గౌరి హృత్పద్మ భృంగ, రాజిత శుభాంగ రేపాల రాజలింగ అనే మకుటంతో సీస పద్య శతకం వ్రాశారు. కొంతకాలానికి వెంకటప్పయ్య కాలధర్మం చెందారు. గంగమాంబ తన కుమార్తెను, కుమారున్ని, సవితి కొడుకైన శంకరరావు దగ్గరకు తీసుకొని వెళ్ళింది. అతడు భువనగిరిలో ఉండేవాడు. లక్ష్మణరావు ప్రాథమిక విద్య భువనగిరి, దేవరకొండల్లో జరిగింది. తరువాత గంగమాంబ తన పిల్లలను వెంటబెట్టుకొని సోదరుడైన బండారు మాధవరావు దగ్గరకు వెళ్ళింది. అతడు నాగపూరులో ఉండేవాడు. పబ్లికు వర్క్సుడిపార్ట్‌మెంట్‌లో సబ్ డివిజినల్ ఆఫీసరుగా ఉద్యోగం చేసేవాడు. అతని భార్య మరణించింది. అప్పటికి కూతురు మీనాక్షి చిన్నపిల్ల అతనికి వేరే మార్గం లేదు. కుమార్తె అచ్చమాంబను సోదరునకిచ్చి వివాహం చేసింది. గంగమాంబతో సోదరుని కనిపెట్టుకొని ఉన్నది. పిల్లల యోగ క్షేమాలు దగ్గరుండి చూచుకొన్నది.

లక్ష్మణరావుగారి విద్యాధ్యయనం నాగపూరులో సాగింది. మరాఠీ మాధ్యమంలో చదవటం చేత హిందీ, సంస్కృత భాషల అధ్యయనానికి సులువు మార్గం కలిగింది. దానితో ఆయన కట్టూ, బొట్టూ మారింది. మరాఠీలా తలపాగ ధరించారు.

ఆ రోజుల్లో *వివిధ జ్ఞాన విస్తార్* అనే పత్రిక వస్తుండేది. ఆ పత్రికా పాఠకుడీయన. తరువాత పత్రికకు సహాయ సంపాదకులయ్యారు. నాడు *కేసరి, మహారాష్ట్ర* పత్రికలకు వ్యాసాలు, వ్రాస్తుండేవారు. సాహిత్య ప్రక్రియలు పరిశీలించారు. భాషాపాండిత్యం గడించారు. బావగారైన మాధవరావు భార్య అచ్చమాంబ కోసం తెలుగు పత్రికలు తెప్పిస్తుండేవారు. అక్క, తమ్ముడు ఇరువురూ కలసి పత్రికలను ఆపోసన పట్టేవారు. కొమఱ్ఱాజు వారికి బెంగాలి, గుజరాతి, తమిళ, కన్నడ భాషలతో పరిచయం కలిగింది. వీరు మెట్రిక్యులేషన్ చదివేటప్పుడు మరాఠీలో ఒక ప్రహసనాన్ని రచించారు. ఈ ప్రహసన రచనతో మహారాష్ట్రలో సంచలనానికి దారి తీసింది.

విద్యార్థి దశలో *వియోగగీతి* అనే మరాఠి కవిత వ్రాశారు. దీనికి మూలం వడ్డాది సుబ్బారాయుడుగారి *సతీస్మృతి* రచన. ఈ *వియోగగీతి* అందరిని ఆకట్టుకొన్నది. పాపం! చిన్న వయసులో భార్య పోయిందే అని తలచుకొంటూ సానుభూతితో పలకరించటానికి చాల మంది వచ్చేవారు. పరామర్శిస్తూ ఉత్తరాలు కూడ వ్రాశారట. అయితే ఒక విశేషమేమంటే వారికప్పటికి వివాహం కాలేదు. దీని తరువాత కవితాప్రస్తావన లేదంటారు, ఆరుద్ర తమ సమగ్రాంధ్ర సాహిత్యం నాల్గవ సంపుటిలో.

వీరు వివేచనాశీలి. ఏదేని ఒక విషయం చెప్పాలంటే పూర్తిగా పరిశోధిస్తేనే చెప్పే వారని అస్మద్గురువర్యులు మల్లంపల్లి సోమశేఖరశర్మగారనే వారు. తన గురువుగారిని గూర్చి. రామాయణంలో పర్ణశాల ప్రస్తావన వస్తుంది. అదెక్కడున్నదంటే నాసికాత్ర్యయంబకం దగ్గరని బాలగంగాధర తిలక్ అన్నారు. ఆ వాదనను పరాస్తం చేసి ఆంధ్రదేశమునందలి భద్రాద్రి దగ్గరని సోదాహరణంగా చెప్పారు. ఈ వాదనపై మరే వాదన రాలేదు.

మరాఠీలో మోరోపంతు భారతంలోని కర్ణపర్వాన్ని రచించాడు. దానిని శోధించి ప్రకటించారు లక్ష్మణరావు గారు. రాయసం వెంకట శివుడు స్త్రీ విద్యావ్యాప్తికి బహుదా కృషి చేశారు. తెలుగులో 'జనానా' పత్రికను నడిపారు. దానికి విశ్వము యొక్క విరాట స్వరూపము, విశ్వము యొక్క బాలస్వరూపము, భూమియందలి సూక్ష్మాణువుల కథ వ్యాసాలు వ్రాసి పంపించారు. ఆ మూడు ప్రచురింపబడ్డాయి. ఆనాడే శాస్త్ర విషయాలను అర్థమగురీతిలో తెలుగువారి కందించారని ప్రసంగ సందర్భంలో పండిత గొట్టిపాటి వెంకటసుబ్బయ్యగారన్నారు.

కొమఱ్ఱాజు గారు ఎఫ్.ఏ. బి.ఏలు పూర్తి చేశారు. బి.ఏ లో పాళిభాషకు అభిమానంగా తీసికొన్నారు. ఆ భాషలో ఉత్తీర్ణులయిన వారిలో ప్రథముడు మా గురువుగారే అని మల్లంపల్లి వారన్నారు.

1901లోశివాజిచరిత్ర కొచ్చెర్ల కోట వేంకటకృష్ణారావనే పోలవరం జమిందారుచే నడుపబడుచున్న 'సరస్వతి' పత్రికలో అచ్చయింది. అది పదునాలుగు ప్రకరనాణ గ్రంథం. తెలుగు వారిపై చెరగని ముద్ర వేసింది. 1945, 47, 53, 68లో పునర్ముద్రణ పొందింది. ఆనాడిన్ని పునర్ముద్రణలు పొందిందంటే ఆ గ్రంథం యొక్క ప్రాశస్త్యం తెలుస్తుంది.

ఆంధ్రవాఙ్మయ కవులను గూర్చి మరాఠీలో వ్రాస్తే 'వివిధ జ్ఞాన విస్తార్'లో ప్రకటించారు. ఆ విధంగా తెలుగు కవులు మరాఠీవారికి పరిచయమయ్యారు. 1902 నుండి విడివిడిగా, అక్కగారితో కలిసి దరిదాపుగా కథలు, వ్యాసాలు వ్రాశారు. అవన్నీ క్రమం తప్పకుండా ప్రచురితమయ్యాయి.

వేంకటలక్ష్మణరావు గారు పెరిగి పెద్దవారవుతున్నారు. తల్లికి చేదోడు, వాదోడుగా ఉన్నారు. భవిష్యత్తు కార్యక్రమాన్ని గూర్చి ఆలోచించింది. మహారాష్ట్రను వదలాలనిపించింది. కుమారుని వెంటబెట్టుకొని తెలుగు దేశంలో అడుగుబెట్టింది. వెంకటప్పయ్య మునగాల జమీందారుకి దివానుగా ఉండేవారు. ఆ వారసత్వాన్ని తన కుమారుడు పొందాలని అభిలషించింది. దివానుగిరి విషయాలన్నీ కుమారునకు చెప్పింది. లక్ష్మణరావు అంగీకరించారు. బందరులో మునగాల జమీందారు నాయని వేంకట రంగారావు గారిని కలిశారు. వారి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. మునగాల సంస్థానానికి దివానయ్యారు. రెండు దశాబ్దాల పాటు ఉన్నారు. మహారాష్ట్రలో ఉన్నప్పుడు తెలుగు భాషా ప్రాంతాలతో సంబంధాలెంత గాఢంగా ఉండేవో లక్ష్మణరావు తెలుగు ప్రాంతంలో ఉన్నా మరాఠీతో ఆ భాషా సంప్రదాయాలతో, సాహిత్యాలతో అంతే మంచి అనుబంధాలు కొనసాగించారు. ఆ సందర్భంలో కుమారుడు న్యాయవాదయితే బాగుండు ననిపించి 'లా' చదవమని ప్రోత్సహించింది తల్లి. ఆమె ఆదేశానుసారం ఎఫ్.యల్ చదివి కృతార్థులయినారు.

ఈయన మునగాలకు దివాను అయినప్పటి నుండి అప్పుడప్పుడు మునగాల వెళ్ళి వస్తూండేవారు. జమీందారుకు 'హైదరాబాదు, మద్రాసు నగరాలతో సంబంధాలుండేవి. రాజాస్థానం అన్న తరువాత సమస్యలు తలెత్తటం సహజం. ఆ సమస్యలను నాయని వేంకట రంగారావు, కొమఱ్ఱాజు వారలు పరిష్కరించేవారు. కాని పూర్తి పరిష్కారం కాలేదు. 1904లో మునగాల సంస్థానం వ్యాజ్యాల్లో ఇరుక్కొంది. అపీలు కోసం రాజావారు మద్రాసులో స్థిరనివాసం ఏర్పరచుకొన్నారు. రాజాగారితో పాటు లక్ష్మణరావుగారుండే వారని ఆరుద్ర అంటారు.

మునగాలకు లక్ష్మణరావుగారు దివానవటం చేత నిజాం రాష్ట్రాంధ్రులతో చక్కని పరిచయాలేర్పడ్డాయి. దృష్టి విశాలమైంది. ఏదో ఒకటి నూతనంగా ప్రవేశపెట్టి పదిమందికి ఉపయోగపడేలా ఉండాలని కోరుకొనేవారు. క్షణం తీరికుండేది కాదు. పరస్పర సహకారం అందించాలనే తలంపు. ఇరువురి మైత్రి గాఢమైంది. రాజాగారి ప్రోత్సాహంతో రావిచెట్టు రంగారావు గారితో పరిచయమయ్యింది.

జమీందారు చాలా మంచి వారు. దీక్ష, దక్షత కలిగినవారు. బ్రిటీషు వారంటే యే మాత్రం ప్రీతి ఉండేది కాదు. పరిశ్రమల యేర్పాటుకు చేయూత అందించారు. ఉద్యమాలకాశీస్సులందించారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొన్నారు. దేశహితం కొరకు శ్రమించాడు. పరగణా సమస్యలతో సతమతమైనా ఇరువురూ ఒక్కత్రాటిపై నిలబడి కృషియొనరించారు.

ఇంగ్లీషు భాషలో 'ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ బ్రిటానికా' చాల ప్రసిద్ధమయ్యింది. దానిననుసరిస్తూ చాలానే వచ్చాయి. లక్ష్మణరావుగారి దృష్టిలో బ్రిటానికా విజ్ఞానసర్వస్వం పడింది. తెలుగులో కూడ విజ్ఞాన సర్వస్వం రచన చేయాలనే సంకల్పం కలిగింది. తానున్నది మహారాష్ట్ర దేశం. వ్రాసేది మాతృభాషయిన తెలుగులో. మనసులో ఆలోచన మొదలయ్యింది. తర్జన భర్జన సాగించారు. విజ్ఞానసర్వస్వ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Misimi+August+2014**

* * *